నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,10 అక్టోబర్ 2024

రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ప్రతివారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందుతున్న రెవెన్యూ అంశాల పరిష్కారం ఇతర రెవిన్యూ అంశాలపై బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ, పెద్దాపురం రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లాస్థాయిలో, మండల స్థాయిల్లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేది కార్యక్రమంలో వివిధ భూ అంశాలకు సంబంధించి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్రమైన పరిష్కారం అందించాలన్నారు. ఈ అర్జీలను తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించి, లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, జాతీయ రహదారులకు అవసరమైన భూమి గుర్తింపు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాముఖ్యంగా ఈ నెల 14న నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనున్నదన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ఆయకట్టు ప్రకారం సర్వే నెంబర్ల ఆధారంగా రైతుల ఓటర్ల జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ మండలాల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్లు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా అధికారులకు సూచించారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీమణి, ఎన్.హెచ్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళిక

- ప్రజల ఆలోచనలు ప్రతిబింబించేలా ప్రణాళికపత్రంరూపొందించాలి
- పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేలా, పేదరికాన్ని పారద్రోలేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- రాష్ట్ర అభివృద్ధికి, జిల్లా అభివృద్ధికి దీర్ఘకాలిక, స్వల్పకాలిక, వార్షిక ప్రణాళికలు రూపొందించాలి
- జిల్లా, మండలాలు, గ్రామాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- లక్ష్యాల మేరకు అభివృద్ధి సాధించి జిల్లా రాష్ట్రంలో నెంబర్-1 జిల్లాగా నిలిపేందుకు కృషి చేద్దాం
- 15 శాతం జీడీపీ సాధించేలా పని చేయాలని సూచన
- గ్రామ సభల్లో ఆమోదించిన పనులను అక్టోబర్ 14వ తేదీ నుండి జరిగే పల్లె పండుగ కార్యక్రమంలో అమలు చేయాలి
- మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో ప్రణాళికలను రూపొందించేటప్పుడు క్షేత్రస్థాయి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని ఆదిశగా వివిధ రంగాలకు సంబంధించి దేశ స్థాయిలో వికసిత్ భారత్,రాష్ట్రస్థాయిలో స్వర్ణాంధ్ర ఏ2047 రూపకల్పనకు అవసరమైన ప్రణాళికలను రూపొందించే క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో వికసిత్ భారత్, స్వర్ణాంధ్రఏ 2047.. 2024-25 టు 2028-29 జిల్లా విజన్ ప్లాన్ పై అభివృద్ధి రంగాల్లోని వివిధ అంశాలపై ప్రముఖులు అందించే సలహాలు సూచనలు పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి,శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, వివిధ రంగాల్లోని నిపుణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వస్థాయిలో వికసిత్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ2047 పేరులో నవంబర్ 1 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విజన్ పత్రం రూపకల్పన దిశగా క్షేత్రస్థాయిలో పరిగణన లోనికి తీసుకున్న అంశాలను జిల్లా స్థాయిలో సమీక్షించి రాష్ట్రస్థాయి పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో ప్రణాళికలను రూపొందించేటప్పుడు క్షేత్రస్థాయి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని ఆదిశగా వివిధ రంగాలకు సంబంధించి క్రింది స్థాయి సమస్యలను చర్చించి ప్రణాళికలు సిద్ధం చెయ్యాలన్నారు. భారతదేశం లో ప్రణాళికలు రూపొందించే సమయంలోపై నుంచే చెప్పేవి అమలు చేస్తారని,కాని క్షేత్రస్థాయిలోని చెప్పే సమస్యలుతావువుందనే విమర్శనలు ఉన్నాయని, ఇటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా పారదర్శకగా ఆర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధి,వాతావరణ సుస్థిరతలపైన దృష్టి సారించి దార్శనిక పత్రం రూపకల్పన చెయ్యాలన్నారు. విజనరీ వున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు అన్నారు. విజిన్ 2020 రూపాకల్పన చేసి ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించాలనే లక్ష్యంగా 2047 నాటికి వికసిత్ భారత్..స్వర్ణాంధ్రఏ2047 కింద ప్రపంచ మూడు అగ్రగామి ఆర్థిక శక్తుల్లో ఒకటిగా ఎదగాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నెత్రుత్వంలో ప్రభుత్వం ఈనెల 14 వ తేది నుంచి 21 పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. గత గ్రామసభలలో క్షేత్ర స్థాయిలో నిర్ణయించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆలోచనలను ప్రతిబింభించే దిశగా అభివృద్ధి ప్రణాళికలు చేస్తూ విద్య, వైద్య ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదరిక రహిత రాష్ట్రంగా ఉంచేలా వివిధ రంగాల్లోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలన్నారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటును సాధించాలన్నారు. రానున్న 5దేళ్లలో ఏయే అంశాలపై లక్ష్యం సాధన చెయ్యాలనేది ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చెయ్యాలన్నారు. ఇందుకు సంబందించి దీర్ఘ కాలిక, ప్రణాళిన స్వ ల్పకాలిక ప్రణాళికలను 5సంవత్సరాలకు సంబంధించి వార్షిక ప్రణాళికలను రూపొంచుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధికి అన్ని రంగాల్లోని వనరులను సమాకూర్చుంటూ మిషన్ కార్యక్రమంగా చేపట్టాలాన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ స్వర్ణాంధ్రఏ2047 విధి విధానాలు మేరకు ప్రైమరీ సెక్టార్ మండల స్థాయిలో కార్యక్రమాలను క్రోడీకరించుకొని జిల్లాస్థాయిలో ప్రణాళికలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. తలసరి ఆదాయం, జిడిపి వృద్ధిరేటు, ఇన్వాల్మెంట్ క్వాలిటీ, ఇందుకు సంబంధించి లాజిస్టిక్స్ పెరగాలన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని విభాగాలు సంబంధించి ఆయా శాఖాధికారులు చేపట్టే అంశాలు భవిష్యత్తులో చేపట్టనున్న అంశాలు ప్రగతిపై నివేదికలు ఇవ్వాలన్నారు. ప్రైమరీ సెక్టర్ కు సంబంధించి అగ్రికల్చర్ విభాగంలో హైక్వాలిటీ ప్రోడక్ట్ ఎలా సాధించాలన్నా దానిపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయం పరంగా మూడు లక్షల టన్నుల ధాన్యం లక్ష్యసాధన. ద్వారా ప్రొక్యూర్మెంట్ మాత్రమే చేస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో ఆర్గానిక్, మైక్రో ఫారమ్స్ వెళితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రైతులు అనుసరిస్తున్న పద్ధతుల వారి ఏడాది లక్ష్యాలను నిర్ణయించుకోవాలన్నారు.కొవ్వూరు నిడదవోలు నియోజకవర్గాల్లో ఆక్వాకల్చర్ మరింత అభివృద్ధి చేసిప్రాసెసింగ్,ఎక్స్పోర్ట్కు సంబంధించి పరిశ్రమలతో అనుసంధానం ఏర్పర్చుకోవాలన్నారు. జిల్లాలో హార్టికల్చర్ ఉత్పత్తులను కూడా మార్కెటింగ్ సౌకర్యం కల్పించే దిశగా చర్యలు చేపట్టడం వలన మంచి ఫలితాలు సాధ్యమవుతాయన్నారు.మనఉత్పత్తులను భద్రపరుచుకునేందుకు కోల్డ్ స్టోరీజ్,లాజిస్టిక్, మార్కెటింగ్ సౌకర్యాన్ని తప్పనిసరిగా ఏర్పాటుచేసుకోవాలన్నారు. చిత్తూరు జిల్లా డైరీ అభివృద్ధిలోనూ, అనంతపురం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారాడ్రై ఫ్రూట్స్ హబ్ గా ముందంజలో ఉన్నాయన్నారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సాహాలు అందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 1వ తేదీన ప్రకటించనున్న ప్రణాళికకు సంబంధించి జిల్లా స్థాయి ప్రణాళికను రాష్ట్రానికి పంపించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, నేడు ప్రపంచ దేశాలు మన వైపు చూసే విధంగా భారతదేశ మూడవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. సహజ వనరులను మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవాల న్నారు. పేదరిక నిర్మూలనకు విద్య వైద్యం అందరికీ ఉపాధి దిశగా ప్రభుత్వ ప్రణాళికలు ఎంతో అవసరం అన్నారు. వ్యవసాయంతో పాటు పరిశ్రమలను కూడా ప్రోత్సహించటం వలన వృద్ధిరేటు గణనీయంగా పెరిగి ఆయా రంగాల అభివృద్ధి చెందుతాయన్నారు. సూర్యరశ్మి వలన విద్యుత్ వినియోగం, నర్సరీల అభివృద్ధి దృష్టి సారించాలన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శక్తిగా అవతరించే దిశలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. సిటీ శాసనసభ్యుల ఆది రెడ్డి వాసు మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర ఏ2047 పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచంలోనే అగ్రగామిగా భారతదేశ నిలవాలని సంకల్పం చేపట్టార న్నారు. అందులో మనందరం భాగస్వాములమై ఈప్రాంత అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాల్లో క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, వ్యవసాయం, పరిశ్రమలు, టూరిజం అభివృద్ధికి పారదర్శ కంగా ఉందన్నారు. దీనివలన సామాజిక అసమానుతుల తొలగి తలసరిఆదాయం పెరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభు త్వం కార్మికుల కొరకు ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ విద్య, వైద్యం వ్యాపార రంగాలు అభివృద్ధి చెందాలన్నారు. వ్యవసాయం పరిశ్రమలు అభివృద్ధి వలన ఉపాధి అవకాశాలు యువతకు అవకాశాలు లభిస్తాయన్నారు. రాజానగరం ప్రాంతంలో జీడిమామిడి, మామిడి, నిమ్మ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి ఎక్స్పోర్ట్, మార్కెటింగ్ చేయడం వలన ఆ రంగాల్లో అభివృద్ధి చెంది లక్ష సాధన దిశగా భగవంతుని అభివృద్ధి చెందుతాయి అన్నారుముఖ్యంగా కాలుష్య రహితానికి కారణమైన ప్లాస్టిక్ వినియోగం నియంత్రించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగా ల్లోని ప్రముఖులు పాల్గొని వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర ఏ2047 విజన్కు సంబంధించి వారి అమూల్యమైన సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అప్పలకొండ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ మాధవరావు వివిధ శాఖల అధికారులు, వివిధ రంగాల్లోని నిపుణులు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార ఘటన నిందితులు అరెస్ట్

- నిందితుల వద్ద నుండి ఆటో, మందు బాటిల్ సీజ్
- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పట్టణంలో సంచలనం కలిగించిన మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితులను అరెస్టు చేశామని పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్ తెలిపారు. పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 16సంవత్సరాల బాలికను ఒక ఆటో డ్రైవర్ మరియు అతని స్నేహితురాలు బలవంతంగా కిడ్నాప్ చేసి ఆటోలో మాదాపురం గ్రామ శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద గోదావరి కాలువ గట్టు వద్దకు తీసుకుని వెళ్లి... బాలికకు బలవంతంగా మద్యం పట్టించి, అనంతరం ఆటో డ్రైవర్ సదరు బాలికను అత్యాచారం చేసిన సంఘటనపై పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన క్రైమ్ నెంబర్ 211/2024 యు/ఎస్ 65 (1), 137 (2) ఆర్/ డబ్ల్యు 3 (5) బి.ఎన్.ఎస్ అండ్ సెక్షన్ 4 (2), 17 పోస్కో యాక్ట్ 2012, సెక్షన్ 77 జువైనల్ జస్టిస్ యాక్ట్ (2015), కేసు ను కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశముల మేరకు, ఎపిఓ రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో పిఠాపురం సిఐ జి.శ్రీనివాసు మూడు బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల కోసం ముమ్మరంగా గాలించి,సదరు కేసులో ముద్దాయిలు అయిన 1. దుర్గా లక్ష్మయ్య అలియాస్ జాన్, తండ్రి వెంకటరావు (లేట్), వయస్సు (40) కులం-మాదిగ, ఇందిరా నగర్ పిఠాపురం, 2. కొంగుపూడి సుబ్బలక్ష్మి, భర్త రాజు, వయస్సు (40) కులం - మాదిగ, ఇందిరా నగర్ పిఠాపురం అను ఇద్దరిని ది. 09 అక్టోబర్ 2024 వ తేదిన ఉదయం గొర్స రోడ్ లో రైస్ మిల్ సమీపంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు.

వారి వద్ద నుండి ఆటోను సీజ్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తున్నామని తెలిపారు. ఈ కేసు లో ముద్దాయి వద్ద నుండి ఏపీ 39 టికే 4733 నెంబర్ గల ఆటో, బట్టలు, మందు బాటిల్ సీజ్ చేశామని పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో పిఠాపురం పట్టణ ఎస్సై మణికుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏటా సరస్వతీ పూజలు అభినందనీయం

- బండారు మురళి



కరప, మేజర్ న్యూస్ : గత 40 సంవత్సరాలుగా వేణుగోపాలస్వామి ఆలయంలో ఏటా సరస్వతీ పూజలు వైభవంగా నిర్వహించడం అభినందనీయమని కరప మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెనుగుదురు వేణుగోపాలస్వామి ఆలయంలో దేవదాయశాఖ, సరస్వతి బాలభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో అర్చకులు గోవర్ధనం సూర్యనారాయణ ఆచార్యులు సామూహిక సరస్వతిదేవి పూజ చేయించారు. ఆలయంలో వందలాది మంది విద్యార్థులతో నిర్వహించిన సరస్వతీ పూజలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏటా విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, పుస్తకాలు అందించడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే సరస్వతి దేవిని చదువుల తల్లిగా ఆరాధిస్తే విద్య నిరాటంకంగా సాగుతుందని అన్నారు. విద్యాసిద్ధిని ఆశించి సరస్వతి ప్రార్థన చేయడం మన సంప్రదాయమని అన్నారు. వాక్కు, బుద్ధి, వివేకం, విజ్ఞానం, కళలు వీటన్నిటికీ ఆదిదేవత గా సరస్వతి దేవిని పూజిస్తామని ఈవో అపర్ణ తెలిపారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బాలభక్త యువజన సంఘం సభ్యులు బండారు వాసు, తుమ్మలపల్లి వాసు, గంటా నానిబాబు, మిరియాల సాయి, అల్లు బాబి, తుమ్మలపల్లి లక్ష్మణరావు, తుమ్మలపల్లి మాచర్రావు తుమ్మలపల్లి స్వామి మరియు గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల నమ్మకమే మా అభివృద్ధి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఖాతాదారుల నమ్మకాన్ని వమ్ము చేయమని వారు కోరిన విధంగానే నిలుపుతామని పరమేశ్వర హెూమ్స్ వారి ఐరెష్ హెూమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ నల్లల తుషార పేర్కొన్నారు. బుధవారం కాకినాడలో స్థానికంగా వారు నిర్వహించిన వెంచర్ ఖాతాదారులకు ఇచ్చిన సమయం కంటే ముందుగానే పూర్తి చేసినందుకు విజయ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తుషార మాట్లాడుతూ తమ వద్ద కొనుగోలు చేసినవారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలోనే బ్యాంకు ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించామని అందువల్ల తమతో ఎటువంటి ఇబ్బందులు ఉండమన్నారు. 100% ఖాతాదారులకు ఇచ్చిన మాట నిలుపుకున్నామని, మా నమ్మకానికి వారు తోడైయ్యారని చెప్పారు. ముందుగా తొమ్మిది నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేయాలనుకున్నా ఆరు నెలలలో దాని పూర్తి చేసి ఖాతాదారుల నమ్మకాన్ని నిలుపుకున్నామని తుషార చెప్పారు. త్వరలో మరిన్ని వెంచర్లు వేస్తున్నామని, దాన్ని కొనుగోలు చేసి తమను ఆశీర్వదించాలని తుషార కోరారు. ఈ సభలో డైరెక్టర్లు కె.లక్ష్మీనారాయణ, జి.సత్యనారాయణ, ఎం.సురేష్, ఎం.శ్రీనివాస్, వామనరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపంగా పాదగయ కోనేరు

- మురుగు నీరు తోడేందుకు వారం రోజులుగా కాలయాపన
- మురుగు పూర్తిగా తొలగించకుండా నీటిని వదిలిన వైనం
- పాదగయ సిబ్బంది నిర్లక్ష్యంపై భక్తుల మండిపాటు

పిఠాపురం, మేజర్ న్యూస్ : దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రము ఖ పుణ్యక్షేత్రం పాదగ యా క్షేత్రంలో... ఆల య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం అడుగ డుగునా కనిపి స్తుంది. ఆలయ కోనే రులో మురుగు తొల గింపు విషయంలో వారి నిర్లక్ష్యం మరొక సారి బయటపడింది. కోనేరులో అత్యధికంగా పిండ ప్రదానాలు చేయడంతో... ఆలయ కోనేరు మురికి కూపంగా మారి దుర్గంధం వెదజల్లుతుంది. కోనేరులో మురుగు నీరు తొలగించేందుకు సరిగా పనిచేయని మోటార్లను తీసుకొచ్చి రోజుల తరబడి కాలయాపన చేశారు. ఎట్టకేలకు నీటిని బయటకు పంపించారు కానీ ఎక్కడ మురుగు అక్కడే ఉండిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. సరిగా పనిచేయని మోటార్లను ఉపయోగించి ఇన్ని రోజులు కాలయాపన చేసిన ఆలయ అధికారులు... కోనేరు లోపల భాగంలో మురుగు తొలగించ కుండానే... కోనేరు నింపేందుకు నీటిని వదిలారు. ఈ దృశ్యాన్ని చూసిన అక్కడ భక్తులు అవాక్కయ్యారు. కోనేరు మురుగు పూర్తిగా తొలగించకుండా నీటిని నింపుతున్నారేంటని భక్తులు ప్రశ్నించారు. తెప్పోత్సవం వస్తున్నందున నీటిని విడిచి పెడుతున్నామని ఆలయ సిబ్బంది చెబుతున్నారు. నిజంగా స్వామివారి ఉత్సవానికి కోనేటిని సిద్ధం చేయాలనుకుంటే... సరిగా పనిచేయని మోటార్లతో కాలయాపన చేయకుండా, రోజుల తరబడి సమయం తీసుకోకుండా యుద్ధ ప్రాతిపదికన మురుగు తొలగించే ప్రక్రియ చేపట్టాలి కదా అని, అలా చేయకుండా సగం నీటిని తొలగించి మరలా అదే మురుగునీటిలో మంచినీరు వదలడం ఏమిటని, పాదగయ క్షేత్రంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. పూర్తిగా మురుగు నీరు తొలగించకుండా నీటిని వదిలిపెట్టి నింపడం ద్వారా..అవి మంచినీరే అనుకుని భక్తులు స్నానాలు ఆచరించి అవకాశం ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా.. పాదగయ ఆలయం అక్కడ పని చేసే సిబ్బంది నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మురికి నీటిలో మామూలు నీటిని వదిలిపెట్టిన ఘటనపై వివరణ కోరేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా ఆలయ ఈవో అందుబాటులోకి రాలేదు. పాదగయ క్షేత్రంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆలయ అధికారులు మరియు సిబ్బంది నిర్లక్ష్యపు వైఖరిపై పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభిచెల చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం, మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభ ఆమోదం పొంది పరిపాలన అనుమతులు లభించిన పనులన్నింటికి అక్టోబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే పల్లె పండుగ -పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాలలో ప్రజాప్రతిని ధులచే భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం అమలాపురం కలెక్టరేట్లో పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహణ, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లకు మరమ్మత్తులు నిర్వహణ, పంచాయతీలలో డంపింగ్ యార్డుకు స్థలాల గుర్తింపు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం కింద ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించి గుర్తించిన పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమం చేపట్టిందని.. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పరిపాలన అనుమతులు పొందిన పనులకు ప్రజా ప్రతినిధులచే భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో 315 పంచాయతీల పరిధిలో 54 కోట్ల 30 లక్షల రూపాయల ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో 766 పనులకు పరిపాలల అనుమతులు ఇచ్చామన్నారు. వీటిలో సిసి రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూబిఎం రోడ్లు, సీసీ డ్రైన్లు, ప్రహరీ గోడలు, పశువుల కోసం గోకులాలు తదితర పనులు ఉన్నాయన్నారు. వీటిలో అత్యధికంగా 50 కోట్ల 3 లక్షల రూపాయలతో 84.17 కిలోమీటర్ల మేర జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశామన్నారు. జిల్లాలో పరిపాలన అనుమతులు లభించిన పనులన్నింటినీ సంబంధిత నియోజకవర్గాలలో ప్రజా ప్రతినిధుల షెడ్యూల్ ముందస్తుగానే తీసుకొని ఆయా తేదీలలో ప్రజా ప్రతినిధులచే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సంక్రాంతి లోపు ప్రారంభించిన పనులన్నింటినీ పూర్తి చేయాలన్నారు. ప్రారంభించిన ప్రతి పనిని పి ఆర్ వన్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఉపాధి హామీ, జిల్లా పరిషత్, ఆర్థిక సంఘం నిధులతో గ్రామపంచాయతీలలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, పూర్తయిన పనుల వివరాలను తెలుపుతూ ప్రతి గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాలలో సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను అధికారులు ఏర్పాటు చేయాలన్నారు.

పంచాయతీల్లో టాంటాం నిర్వహించి గ్రామ ప్రజలందరికీ చేస్తున్న పనుల గురించి తెలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక సిమెంటును ముందుగానే ప్రొక్యూర్ చేసుకుని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఎస్డబ్ల్యుపిసి షెడ్యూల్ వివరాలు అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్యూలు పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల వెంబడి ఉన్న చెత్త కుప్పలను తొలగించేలా మున్సిపల్ పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో చెత్తను వేసేందుకు డంపింగ్ యాడ్లు లేని నేపథ్యంలో ఏ ఏ గ్రామపంచాయతీలలో డంపింగ్ యార్డులకు స్థలాలు అవసరం ఉందో నివేదిక సమర్పించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీడీ డ్వామా మధుసూదన్, డిపిఓ శాంతలక్ష్మి, ఎస్ఈపి ఆర్.రామకృష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సి.హెచ్.కృష్ణారెడ్డి, జిల్లా మైన్స్ అధికారి అశోక్ కుమార్, ఎంపీడీవోలు, పిఓపిఆర్డీలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం, రూరలన, మేజర్న్యూస్ : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకా

ఇంద్రకీలాద్రికి ముక్కామల గరగ నృత్య కళాకారులు

అంబాజీపేట,మేజర్‌న్యూస్: శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలకు ముక్కామలలోని గరగ నృత్య కళాకారులకు ఆహ్వానం అందింది. ఈ మేరకు మండలంలోని ముక్కామలకు చెందిన పసుపులేటి నాగబాబు ఆధ్వర్యంలో విజయ దుర్గ నాట్య బృందంలోని 20 మంది గరగ నృత్య కళాకారులు తరలివెళ్లారు. దుర్గ ఆలయ ఈఓ నుండి ఆహ్వానం రావడంతో ఈ నెల 6,7 తేదీలలో జరిగిన వాహన సేవలో పాల్గొని ప్రదర్శన ఇచ్చామని బృంద నాయకుడు నాగబాబు తెలిపారు.

కాండ్రకోటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

పెద్దాపురం, రూరలన, మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎడిఎ నల్లి దైవకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించి, ఎరువులు, యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. ఏఓ సంజయ్ కుమార్, ఏఇఓ ప్రసాద్‌లు రైతులకు క్రాప్ బుకింగ్, రైతు సేవా కేంద్రంలో అందే సేవలు, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు వివరించారు. వెటర్నరి డాక్టర్ తోట నవీన్ మాట్లాడుతూ లాభదాయకమైన పశువులను పెంచుకోవడానికి మెళకువలు తెలియజేశారు. పశువులు కొనుగోలు చేసేటపుడు పొదుగు, నడుం దగ్గర ఎత్తుగా ఉన్నవాటిని కొనుగోలు చేయరాదని, ప్రతీ రైతు పశువులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలిశెట్టి చక్రప్రకాష్, వ్యవసాయ సహాయకులు బి.రాగ స్రవంతి, ఎం.సత్తిబాబు, షేక్ బాలాజి, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

– రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

కొవ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా 3400 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం సేకరణగా 32 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

బుధవారం కొవ్వూరు మండలం కాపవరంలో రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రైతులు పడుతున్న కష్టాలను తమ పర్యటనలో చూడడం జరిగిందన్నారు. రైతులకి అండగా, భరోసా నిలవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు అండగా ఉండాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వ బకాయిలు రూ.1,674 కోట్ల ధాన్యం కొనుగోలుకు చెల్లించాలని నిర్ణయం తీసుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు అందించి ఆదుకున్నామన్నారు. గత 5 ఏళ్లలో లో 2800 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వం సివిల్ సప్లై శాఖకు భవిష్యత్తులో వొచ్చే ఆదాయాన్ని చూపించి, 45,500 కోట్లను అప్పు చేసారన్నారు. నిజాయితీగా పనిచేసి దేశానికి రైతే రాజు అన్న విధానంలో ప్రభుత్వం పని చెయ్యడం జరుగుతోందని, అదే ఆలోచనతో ముందుకు రావడం జరిగిందన్నారు. సింగిల్ విధానంలో రైతులను ఆదుకోవాలని నిర్ణయంఅన్నారు. 5 లక్షల 50 వేల మంది రైతులు ఖరీఫ్ సీజన్ సాగు చెయ్యడం జరిగిందన్నారు. వారందరినీ ఆదుకోవడం లక్ష్యంగా పని చెయ్యడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3400 ఆర్ఎస్కే ల ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం సేకరణ 32 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు సిద్ధంగా ఉన్నామన్నారు.ఇప్పటికే అన్ని కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. రైతు పండించే పంటను వారి ఇష్టానికి అనుగుణంగా కొనుగోలు

చేపట్టనున్నామన్నారు..రైతుకు గిట్టుబాటు ధర లక్ష్యంగా దళారుల ప్రమేయం లేకుండా చర్యలు మద్దతు ధర కంటే ఎక్కువ చెల్లించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చెయ్యాలని మిల్లర్ల ను కోరడం జరిగిందని స్పష్టం చేశారు. 17 నుంచి 22 శాతం వరకు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 220 రైతు సేవా కేంద్రాల లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం వున్నా 3 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేస్తాన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ అధ్యక్షులు విభజన సమయంలొ ఎంతో విజ్ఞతతో గా సభా పతిగా వ్యవహరించిన తీరు నిదర్శనం అన్నారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా అన్నపూర్ణ గా పేరుగాంచిన తూర్పు గోదావరి జిల్లాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా ఒక మంచి పరిణామానికి శ్రీకారం చుట్టారన్నారు. రైతులకి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేసే విధానంలో ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు భరోసా ఇచ్చిన దాఖలాలు లేవని, నేడు రైతు సేవా కేంద్రాల పేరు మార్పు చేసి, రైతులకి మద్దతుగా నిలిచేలా అడుగులు వేయడం జరుగుతోంది అని పేర్కొన్నారు. జూలై నెలలో ప్రకృతి విపత్తుల సమయములో నష్ట పోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగిందన్నారు. మరోసారి ఆగష్టు,సెప్టెంబరు నెలలో సంభవించిన అధిక వర్షాలు వల్ల దెబ్బతిన్న రైతులకి త్వరలో మరోసారి ఇన్పుట్ సబ్సిడీ విడుదల చెయ్యనున్నట్లు తెలిపారు. ప్రజలకి మెరుగైన సేవలు అందించే ఆలోచన తో కూటమి ప్రభుత్వం లో అన్ని స్థాయిలో పని చెయ్యడం జరుగుతోందని అన్నారు.ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గతంలో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది కాదన్నారు. రైతు బాగుంటునే దేశం బాగుంటుందని నమ్మిన కూటమి ప్రభుత్వం ఆదిశగా రైతులను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంద జేస్తున్నామన్నారు. మిల్లర్లు, రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కారం చెయ్యాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయవలసినదిగా శాసన సభ్యులు కోరడం జరిగింది.కాపవరం కు చెందిన రైతు సుంకర ఏడుకొండలు నుంచి తొలి ధాన్యం కొనుగోలు ను చెయ్యడం జరిగింది. అంతకు ఆర్ ఎస్ కె ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, సివిల్ సప్లై ఎం.డి మన జీర్ జిలాని సమూన్, కమీషనర్ జి.వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో సుస్మిత రాణి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మేనేజర్ టి.రాధిక, డీఎస్ఓ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బయ్య చౌదరి, కంటమణి రామకృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయణ, కాపవరం సర్పంచ్ సుంకర పద్మిని, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి టీవీ.రామారావు, గాయత్రి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు రైతులు, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి పూజలు

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : సరస్వతీ నమస్తుభ్యం.. వరదే కామరూపిణి అంటూ వేల సంఖ్యలో చిన్నారులు ఒకేసారి చదువుల తల్లి సరస్వతిని పూజిస్తుంటే చూడముచ్చటగా అనిపించింది. కాకినాడ జిల్లావ్యాప్తంగా దేవీ ఆలయాలలో బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం సప్తమి తిధిని పురస్కరించుకుని నవరాత్రులలో భాగంగా సరస్వతీ పూజలు నిర్వహించారు. కాకినాడ శ్రీ పీఠంకి పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చారు. ఇక బాలాత్రిపురసుందరి ఆలయం విద్యార్థులతో కిటికిటలాడింది. వందల సంఖ్యలో విద్యార్థులు పూజల కోసం తరలివచ్చారు. అయితే రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాసులు తీసుకువెళ్లిపోయారు.సామాన్య విద్యార్థులు బయట ఉండిపోయారు. ఇది చూసిన ఈఓ ఉండవల్లి వీరాజు చౌదరి, ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి వారినిలోనికి తీసుకొని వారితో కూడా పూజలు చేయించారు. కాకినాడ సంత చెరువు వద్దనున్న కనకదుర్గమ్మ ఆలయం, దేవాలయం వీధిలోని పెద్ద శివాలయంలో సాయంత్రం సరస్వతీ పూజలు జరిగాయి. కరప రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో 200 మంది చిన్నారులతో సరస్వతీ పూజలు చేయించారు. ఇలా అన్ని ఆలయాలలో సరస్వతీ పూజలు జరగడంతో చదువుల తల్లి సరస్వతీ దేవికి నీరాజనాలు పలికారు. మంగళహారతులు ఇచ్చారు. పలకా, బలపం, పెన్ను, పుస్తకాలకు పూజలు చేశారు. ఆలయాలలో అమ్మవారి ఫోటోలు, పెన్నులు, పెన్సిళ్ళు, పుస్తకాలు, పలకలు, ప్రసాదాలు అందజేశారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డి.ఎల్.వి. రమేష్ బాబు, ఇన్స్పెక్టర్లు ఉదయ బాబు, వడ్డి ఫణీంద్ర కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈఓలు ఆలయాలలో స్వయంగా దగ్గరుండి పూజలు చేయించారు. కార్యనిర్వహణాధికారులు ఆర్.రాజేశ్వరరావు, జోగా సత్యనారాయణ తదితరులు ఏర్పాట్లు పరిశీలించారు.

ఉద్యోగ భాద్యతలు స్వీకరించిన ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డా.మమత

అంబాజీపేట, మేజర్ న్యూస్ :అంబాజీపేటలో ఉన్న డా. వై.ఎస్.ఆర్ ఉద్యాన (కొబ్బరి) పరిశోధనా కేంద్రంలో డా. ఎం.మమత బుధవారం ఉద్యాన విభాగంలో ప్రిన్సిపల్ శాస్త్రవేత్తగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారని పరిశోధనా కేంద్ర అధిపతి డా.ఎన్. బి.వి.చలపతి రావు తెలిపారు. గతంలో మమత ఆముదాలవలస లోని కృషి విజ్ఞాన కేంద్రంలో 6 ఏళ్ళు, కొవ్వూరులో ఉన్న డా. వై.ఎస్.ఆర్ ఉద్యాన పరిశోధనా కేంద్రం, అఖిల భారత దుంప పంటల సమన్వయ పథకంలో 16 ఏళ్ళు సేవలందించారనిచలపతిరావు పేర్కొన్నారు. కొవ్వూరులో పనిచేసిన సందర్భంలో దుంప పంటలపై దేశములోనే ప్లాంట్ మెటీరియల్ ప్రొడక్షన్‌లో 2సార్లు ఉత్తమ శాస్త్రవేత్తగా అవార్డులు అందుకున్నారన్నారు. కొబ్బరిలో శాస్త్రీయ పరిశోధనలకు కూడా మమత సేవలను వినియోగించుకుంటామని చలపతిరావు తెలిపారు.

మైనర్ బాధిత బాలికను పరామర్శించిన మాజీ ఎంపీ

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : వైసిపి పిఠాపురం ఇంచార్జ్, కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత బుధవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. పిఠాపురంలో తెలుగుదేశం పార్టీ నాయకుడి చేతిలో అత్యాచారానికి గురైన మైనర్ బాలికను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంఘటన వివరాలు గురించి బాలిక తల్లిదండ్రులు ఆమెకు వివరించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఇది దారుణమైన సంఘటన.కూటమి ప్రభుత్వంలో పట్టపగలు పిఠాపురం పట్టణంలో పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఈ సంఘటన జరగడంపై కూటమి ఎలా స్పందిస్తుందంటూ నిలదీశారు. పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు? అత్యాచారం చేసిన వ్యక్తిని కేవలం సస్పెన్షన్ తో సరిపెడతారా అంటూ నిలదీశారు. బాధితురాలిని అన్ని విధాలా ఆదుకోవాలి. నిందితుడిని కఠినంగా శిక్షించాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పిఠాపురంలో ఈ సంఘటన జరగడంపై ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని, హోం మంత్రి ఏం చేస్తున్నారని నిలదీశారు. ప్రకటనలు చేయడం, ఆర్భాటాలకు పోవడం మాని శాంతి భద్రతలు అదుపులో ఉంచాలి. మహిళల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. అత్యాచారాలు జరగకుండా కఠినమైన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆందోళన చేస్తామని, మహిళా సంఘాలన్నీ బాధిత బాలికకు అండగా ఉంటాయని వెల్లడించారు.

ఈ నెల 10 నుండి 9వ సబ్ జూనియర్స్ అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం కృత్తి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో లోక్సభ మాజీ స్పీకర్ దివంగత జి.ఎం.సి బాలయోగి జ్ఞాపకార్థం 9వ సబ్ జూనియర్స్ అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజులపాటు జరుగుతాయని బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రామచంద్రపురం అధ్యక్షుడు డాక్టర్ సి.స్టాలిన్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తులు తెలిపారు. ఈ పోటీలను పదో తేదీ ఉదయం 9 గంటలకు రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభిస్తారని అలాగే 12వ తేదీ ముగింపు సభలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోసు పాల్గొంటారని స్టాలిన్, చక్రవర్తులు పేర్కొన్నారు.

పూజల పారమార్థాన్ని పిల్లలకు తెలియచెప్పండి - పసుమర్తి

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక వార్ప్‌రోడ్‌లో వినాయకసాగర్ వద్దనున్న శ్రీవిజయ కనకదుర్గాదేవి ఆలయములో శరన్నవరాత్రి సందర్భంగా విశేషమైన కుంకుమ పూజలు మరియు సరస్వతీదేవి పూజలు బాల బాలికలచే నిర్వహించి వారందరికి పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు, వచ్చిన భక్తులందరికీ కూడా తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమం బుధవారాం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకులు పసుమర్తి పార్వతీశం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పిల్లలందరిచేత పూజలు చేయించారు. పసుమర్తి రామకృష్ణ, శ్రీబ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం వ్యవస్థాపకులు పసుమర్తి సత్యనారాయణమూర్తి, కొంపెల్ల వెంకట సుబ్బారావు, ఆలయ కమిటీ అధ్యక్షులు పొనగంటీ రాము, ఉపాధ్యక్షులు నల్ల వీరభద్రరావు, కార్యదర్శి గంధం వెంకటేశ్వరరావు, ఉప కార్యదర్శి పోనగంటీ చంటిబాబు, కోశాధికారి శ్రీరామ్ సత్యనారాయణ మూర్తి, కార్యవర్గ సభ్యులు నల్లా చక్రం, గంధం వీర్రాజు, ఎన్.సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస్, కె.కనకరాజు, ఎ.శ్రీనివాస్, పి.శివశంకర్, ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రధానార్చకులు పసుమర్తి పార్వతీశం మాట్లాడుతూ పిల్లలికి చదువుతోపాటు దైవ చింతన వున్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని అన్నారు. సామూహికంగా పూజలు నిర్వహించడం ద్వారా చిన్నారులలో భక్తి భావంతో పాటు స్నేహ భావం కూడా పెరిగేందుకు అవకాశం వుంటుందన్నారు. పూజల పారమార్థాన్ని పిల్లలకు తెలియచెప్పాల్సిన భాద్యత తల్లిదండ్రులపై వుందన్నారు.

చిన్నారులచే ఘనంగా సరస్వతీ పూజ



కాకినాడ, మేజర్ న్యూస్ : చిన్నారుల చేత సరస్వతి పూజను అత్యంత వైభవముగా కన్నుల పండుగగా నిర్వహించారు. సంతోషిమాత దేవాలయంలో చదువుల పండుగ వాతావరణం నెలకొంది. సరస్వతి పూజ సందర్భంగా స్థానిక టూ టౌన్ బ్రిడ్జి సమీపంలో ఉన్న భరతమాత సెంటర్లోని సంతోషి మాత ఆలయ ప్రాంగణంలో బుధవారం సామూహిక సరస్వతి పూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కమిటీ కోశాధికారి చోడవరపు వీరప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకి అందించే నోట్ పుస్తకాల లో ఓం రాసి పిల్లలతో కూడా రాయించి అందించామని అన్నారు. విద్య అనేది ఎంతో అవసరమని అందరూ బాగా చదువుకొని మంచి స్థితిలో రావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. సామూహిక సరస్వతీ పూజ సమయంలో ఆలయ అర్చకులు మంద ముత్యాల మురళీ శర్మ ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో సుమారు రెండు గంటలపాటు సరస్వతి మాత చిత్రపటానికి చిన్నారుల చేత కుంకుమార్చన పుష్పార్చన నిర్వహించారు. అనంతరం పిల్లలందరికీ పరీక్ష అట్టలు, నోటు పుస్తకాలు, బిస్కెట్లు ,పెన్నులు, పలక బలపాలు దుర్గాప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. సుమారు రూ.25 వేలు విలువ చేసే విద్యాపుస్తకాలు యితర సామగ్రి అందించడం ఎంతో ఆనందంగా వుందని దుర్గాప్రసాద్ అన్నారు. సరస్వతీ అమ్మదయవల్ల పిల్లలందరికి ఈ విద్యాసేవ చేసుకునే భాగ్యం కలిగిందన్నారు. కమిటీ సభ్యుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టు డా॥యాతగిరి పరశురామ్ మాట్లాడుతూ సరస్వతీ పూజా సమయంలో చిన్నారులచే సామూహిక పూజలు చేయించడం ద్వారా అందరిలో స్నేహ సౌభ్రాత్రుత్వాలు నెలకొనేందుకు అవకాశం వుంటుందన్నారు. దాతలు, ఆలయ కమిటీ ఎంతో శ్రమపడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని వారందరికి మంచి పేరు తీరుకురావాలని కోరారు. చదువులో మంచి ర్యాంకులను సాధించాన్నారు. కార్యక్రమంలో సంతోషిమాత ఆలయ పాలకమండలి గౌరవ అధ్యక్షులు శ్రీమతి మరద బాలాజీ అధ్యక్షులు కిషన్ గోపాల్ తివారి, ఉపాధ్యక్షులు పుప్పాల నరసింహారావు, కార్యదర్శి సాయి ప్రసాద్ యాదవ్, సంయుక్త కార్యదర్శి చుక్క అప్పారావు తోపాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

నాగశివలింగం అపహరణపై జిల్లాకలెక్టర్ ఆదేశాలతో టుటౌన్ పోలీస్ దర్యాప్తు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సూర్యారావుపేట బాలత్రిపుర సుందరి శివాలయ కోనేరు ఆవరణలో నాగశివలింగం ఏకశిలా ప్రతిమ అపహారణపై పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఆధ్యాత్మిక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు జిల్లా కలెక్టర్‌ను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో గత సోమవారం కోరారు. బుధవారం ఉదయం టుటౌన్ పోలీస్ అధికారులు దర్యాప్తు ప్రారంభి ంచారు. టుటౌన్ సిఐ అప్పలనాయుడు ప్రాథమిక సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఇవో ను సంప్రదించి తదుపరి కార్యాచరణ పై అధికారులకు నివేదిస్తామన్నారు. సిబ్బంది రమణ రాజు నుండి వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ సందర్భంగా రమణ రాజు మాట్లాడుతూ 20 18లో కోనేరు నీరు తోడించి 3రోజుల పాటు యాగాలు నిర్వహించి రాష్ట్ర వ్యాప్త ప్రముఖ శివాలయాల నుండి ముగ్గురు పీఠాధిపతుల ద్వారావచ్చిన 18మంది ఆగమశాస్త్ర మహావేద పండితులతో కోనేరు గట్ల మీద అమ్మవారి స్వరూప 6 శిలా విగ్రహాలు నైరుతిలో నాగశివ లింగం ప్రతిష్ట చేశారన్నారు. వీటికి కొన్నాళ్ళు అభిషేక విధులు చేయించిన శివాలయం అధికారులు గత మూడేళ్ల నుండి అపరిశుభ్రతలో వదిలివేయడం వలన కోనేరు చిట్టడవిగా మారిం దన్నారు. ఈ తీరు అమంగళకరమని దేవాదాయశాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. పూర్వ కలెక్టర్ సతీష్ చంద్ర, పూర్వ ఎమ్మెల్యే ముత్తా గోపాలకృష్ణ రూ.35లక్షల మున్సిపల్ నిధులు, రూ.85లక్ష ల నియోజకవర్గ ప్రత్యేక నిధులతో వాకింగ్ ట్రాక్‌తో పార్కుగా మహాశివ ని భారీవిగ్రహా ప్రతిష్టతో అభివృద్ధి చేసిన కోనేరు నిర్వహణ పట్ల బాధ్యత వహించాల్సిన దేవాదాయశాఖ ఇవో శ్రద్ధ చేయ కపోవడం వలన డంపింగ్ యార్డ్‌గా ఖాళీమద్యం సీసాల కోనేరుగా తయారయ్యిందన్నారు. ఈ దుస్థితిపై కార్పోరేషన్ ఎండోమెంట్స్ అధికారులు పట్టించు కోకపోవడం వలన జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయగా కోనేరు ఆవరణ పరిశుభ్రం కాబడిందన్నారు. ఈ క్రమంలోనే నైరుతి దిక్కున వుండాల్సిన నాగశివలింగం లేక పోవడంతో గత నెల 25న ఈ విషయాన్ని అధికారులకు తెలిపినా బాధ్యత వహించలేద న్నారు. నాలుగు నెలల క్రిందట కొంతమంది వచ్చి నాగ శివలింగాన్ని పెకలించి పట్టుకుపోయినట్లుగా సమాచారం తెలిసిన మేరకు పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరిపించాలని రమణరాజు గ్రీవెన్స్ ద్వారా కోరారు. కోనేరు ఆవరణలో అమ్మవారి శిలా విగ్రహాలకు రక్షణ లేకుండా పూజావిధులు లేకుండా శివాలయం ఎదురుగా అమంగళకర తీరు కొనసాగడం మంచిది కాదని హితవు పలికారు. దేవాదాయ శాఖ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

వేయి రోజులకు చేరువగా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : హైదరాబాద్ మాదాపూర్‌లోని తెదేపా నాయకులు టి.డి. జనార్దన్‌ను ఆయన ఆఫీసులో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షుడు మండపాక సుబ్బు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పరిచిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 862 టు 1000 రోజుల క్యాలెండర్‌ను జనార్దన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ కుమార్, రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, కాకినాడ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు, అవినాష్, టి.డి.జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రమంతట ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయమని, ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఫౌండేషన్ ద్వారా చేసిన కార్యక్రమాలు అమోఘమని అన్నారు అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ ద్వారా ఇన్ని రోజులు భోజనం పెట్టడం సామాన్యమైన విషయం కాదని ప్రతి ఒక్కరిని అభినందించారు. మీ సభ్యులందరినీ ఒక్కసారి పిలిపించి మీ అందరికీ నేను భోజనం పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో గాయపడిన బాధితులకు రూ.10వేల ఆర్థిక సహాయం ఇవ్వాలి

– పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : కర్నూలు నగరంలో వీధికుక్కల దాడిలో గాయపడ్డ 36 మంది బాధితులకు కర్నూలు నగర పాలక సంస్థ ఆర్థిక నిధుల నుండి రాష్ట్ర పరిశ్రమల వాణిజ్య ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టి.జె.భరత్ ఒక్కొక్కరికి రూ.10 వేల రూపాయల వంతున వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేశారని, అదే రీతిగా కాకినాడ సురేష్ నగర్ ఉద్యానంలో వీధి కుక్కల దాడిలో గాయపడిన మహిళకు, బాలునికి నగర పాలక సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. కాకినాడ నగరంలో వీధి కుక్కలకు గతంలో సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థకు బకాయిలు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రతి వీధిలోనూ 10 నుండి ప్రతిడివిజన్‌లోనూ 200కు తగ్గకుండా నగర వ్యాప్తంగా 10 వేల వీధి కుక్కలు సంచరిస్తున్న దుస్థితి వుందన్నారు. పరిసర గ్రామాల నుండి కుక్కలను బంధించి కాకినాడ పార్కుల వద్ద వదిలేస్తున్న తంతు వలన కుక్కల బెడద ఎక్కువయ్యిందన్నారు. కుక్క కాటు వైద్యం చాలా ఖరీదుతో కూడుకున్న వ్యవహారమని, ఆరు నెలల పాటు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం వుందన్నారు. వీధి కుక్కల బెడదను అరికట్టే చర్యలు తీసుకోవాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. గ్లకోమా క్యాట రాక్ట్ కారణంగా కళ్ళు కనిపించని

నవంబర్ 15, 16, 17 తేదిలలో సిపిఎం జిల్లా మహాసభలు

పెద్దాపురం, మేజర్న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు సిపిఎం కాకినాడ జిల్లా మహాసభలు నవంబర్ 15, 16, 17 తేదిలలో పెద్దాపురంలో జరుగుతాయని, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ బుధవారం యాసలపు సూర్యారావు భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ కాకినాడ జిల్లా మహాసభలు పెద్దాపురంలో నిర్వహించాలని జిల్లా కమిటి నిర్ణయించిందని, ఆయన తెలిపారు. ఈ మహాసభలు జయప్రదానికి అందరూ కృషి చేయాలని సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కరణం ప్రసాదరావు, శాఖ కార్యదర్శి సిరపురపు శ్రీనివాస్, దారపురెడ్డి క్రాంతికుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కూనిరెడ్డి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి అలంకరణలో అమ్మవారు

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో కనక దుర్గ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. శరన్నవరాత్రులలో ఏడోరోజు సప్తమి తిథి, మూల నక్షత్రంరోజు అమ్మవారు చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు విశేష సంఖ్యలో చదువుల తల్లి సరస్వతిదేవికి పూజలు చేశారు.

అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం రోజు అమ్మ వారిని సరస్వతీ దేవిగా ఆరాధిస్తాం. సరస్వతీదేవి అలంకార విశిష్టత. త్రిశక్తి స్వరూపిణియైన దుర్గాదేవి తనలోని నిజరూపాన్ని సాక్షాత్కరింప చేయడమే మూల నక్షత్రం నాడు చేసే అలంకారణ విశిష్టత. చింతామణి, జ్ఞాన, నీల, ఘట, కిణి, అంతరిక్ష, మహా సరస్వతులుగా సప్త నామాలతో పూజింపబడే ఆ చదువుల తల్లి సరస్వతి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని అని భక్తులు ప్రగాఢ విశ్వాసం.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

– అధికారులకు స్పష్టం చేసిన కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశం మందిరంలో ప్రజా ఫిర్యాదులపై జిల్లా స్థాయి టాస్క్ఫోర్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, వివిధ శాఖాల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత 15 రోజులలో వచ్చిన దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఇప్పటి వరకు పరిష్కారించిన దరఖాస్తులు, పరిష్కరించినవి సంతృప్తికరంగా ఉన్నయా.. లేవా, ఇంకా ఎన్ని అర్జిలను పరిష్కరించాలి, పరిష్కరించక పోవడానికి గల కారణాలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వివారాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ, విద్య, వైద్య ఆరోగ్యం, మత్స్య, రోడ్డు భవనాలు, దివ్యాంగులు, విద్యుత్, వ్యవసాయం, జీజీహెచ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మైనింగ్, ఏపీఎస్ఆర్టీసీ, హౌస్సింగ్, పంచాయితీరాజ్ శాఖల్లో నమోదైన అర్జీల పరిష్కారానికి సంబంధిత అధికారులు తిసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ టాస్క్ ఫోర్స్ సమావేశం ప్రతి శనివారము నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో ప్రతి ఒక్క ఫిర్యాదును పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా ఇన్పుట్ సబ్సిడీ, విద్యుత్ వైర్లు బిగింపు, ఫోల్ షిఫ్టింగ్, పౌరసరఫరాల శాఖకు సంబంధించి, ఎండోమెంట్ శాఖకు సంబంధించి, ఫిషరీస్ శాఖకు సంబంధించి, రోడ్లు భవనాల శాఖలకు సంబంధించి, పింఛన్ల మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూ రికార్డుల ఆన్ లైన్, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు శ్మశాన వాటికలకు స్థలం మంజూరు తదితర అంశాలకు సంబంధించి ఎక్కువగా ఉన్నాయిన్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదు గురించి సంబంధిత అధికారులకు పూర్తి అవగాహనతో సమావేశానికి హాజరుకావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తారీకు వరకు జిల్లాలోని అన్ని పంచాయతీల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, వీటిని విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో సిసి డ్రైన్లు, సిసి రోడ్లకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదించిన పనులు కు ఆమోదం మంజూరు చేయడం జరిగిందని ఆయా పనులు అన్నిటిని ఈనెల 14 నుండి 20 వరకూ ప్రారంభించి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులచే సామూహిక సరస్వతి పూజ

సామర్లకోట,మేజర్న్యూస్ : సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలోని శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 65వ వార్షిక శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థులచే సామూహిక సరస్వతి పూజలు నిర్వహించారు. సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ ఆధ్వర్యంలో మూల నక్షత్రం సప్తమి తిథి పుస్తక రూపిని సరస్వతి దేవి పూజలు చేపట్టారు. ఈ పూజల్లో విద్యార్థులు పాల్గొని పూజలు నిర్వహించారు. సరస్వతి అష్టోత్తర నామాలతో అమ్మవారిని పూజించి నీరాజనం మంత్రపుష్పం సమర్పించి విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సరస్వతి దేవి యొక్క వృత్తాంతం సమితి గౌరవ అధ్యక్షులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ విద్యార్థులకు వివరించారు. సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ వివరించారు. కాగా గురువారం మహాష్టమి సందర్భంగా ఉదయం 5 గంటలకు సువాసినులచే సామూహిక అష్టలక్ష్మి పూజలు జరగనున్నట్టు చెప్పారు. సామూహిక అష్టలక్ష్మి పూజ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పూజల్లో సమితి సభ్యులు నువ్వుల వెంకటరాజు, బాబ్జి, సూర్యచంద్రరావు, తెలుగుంట్ల నరసింహారావు, తోట వెంకట రమణ, తోటకూర రాంబాబు, అధిక సంఖ్యలో విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులుగా ఎదగండి

– డాక్టర్ ఐ.వి.రావు

కాకినాడ, మేజర్ న్యూస్ : సరస్వతీ పూజ చేసుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు అందరూ ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి సమాజానికి మరియు కుటుంబానికి మంచి పేరు తీసుకురావల సిందిగా ప్రముఖ వైద్యులు, భరద్వాజ సేవా సంఘ అధ్యక్షులు డాక్టర్ ఐ.వి. రావు అన్నారు. స్థానిక రామారావుపేట శివాలయంలో బుధవారం సామూహిక సరస్వతీ పూజా కార్యక్రమంలో పాల్గొని భరద్వాజ సేవా సంఘం తరఫున సుమారు 30 వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలు, పెన్నులు విద్యార్థినీవిద్యార్థులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగపరుచుకోవాలని, విద్యార్థులంతా భగవంతున్ని ప్రార్థిస్తూ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాల్సిందిగా ఆయన ఆకాంక్షించారు. సంఘ కార్యదర్శి ముంజలూరి విశ్వేశ్వరరావు సంఘం తరఫున అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సామూహిక సరస్వతీ పూజా కార్యక్రమం నిర్వహణకు రామారావుపేట శివాలయం ఆలయ కమిటీ అనుమతించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకుంటూ పిల్లలకు ఆలయ ప్రాంగణంలో ఇటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సరస్వతి అనుగ్రహంతో పాటు పెద్దల ఆశీస్సులను పొందేందుకు వీలు ఉంటుందని చెప్పారు. నగరంలో పలు ప్రాంతాలలో నోటు పుస్తకాలు మరియు పెన్నులను పిల్లలకు పంపిణీ చేసే కార్యక్రమానికి సంఘ సభ్యులు సహకరించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది అయ్యగారి వెంకటేష్, ఆలయ ప్రధాన అర్చకులు జోగేశ్వర శర్మ, మొగంటి కామేష్, రాంబాబులు మండలిక శాస్త్రి, కందాలం రవి శర్మ, ఆలయ అధికారి రఘురాం, కాకినాడ మధ్వసభ కమిటీ కోశాధికారి వేముగంటిరాముతోపాటు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి దేవిగా శ్రీ మరిడమ్మ అమ్మవారు దర్శనం

– మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజప్ప

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో దశమి శరన్నవరాత్రులలో భాగంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, దేవస్థాన ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మ జీలు అమ్మవారిని దర్శించుకున్నారు. దీనిలో భాగంగా బుధవారం శ్రీ అమ్మవారు శ్రీ సరస్వతి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా ఛండీహోమం నిర్వహించారు. వేదపండితులు ఉదయం 8 గంటలకు పార్థివేశ్వరునికి రుద్రాభిషేకం, అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు ఇచ్చిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారిణి కె.విజయలక్ష్మీ, వేదపండితులు, ఆసాదులు, భక్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో సరస్వతి పూజ

–అధిక సంఖ్యలో పాల్గొన్న చిన్నారులు

అనపర్తి, మేజర్ న్యూస్ : శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లోను శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి తొమ్మిది రోజులు వివిధ రూపాల్లో అమ్మవారిని ఆరాధించడం హైందవ సంప్రదాయంగా వస్తోంది. మూల నక్షత్రం కలిసిన రోజు నుండి నవరాత్రి ఉత్సవాలు మరింత శోభను రూపుదిద్దికుందిదీనిలో భాగంగా బుధవారం సరస్వతి దేవి అలంకరణలోఅమ్మవారుదర్శనంఇచ్చారు. పొలమూరులో దేవి సెంటర్, మూల వీధి, తూర్పు పేట తదితర దేవి ఆలయాలవద్ద చిన్నారులతో సరస్వతి పూజలు నిర్వహించారు. సరస్వతి పూజకు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవీ సెంటర్ఆలయం వద్ద ఆలయ అర్చకులు, వేద బ్రహ్మ యలనుంచిలి సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో చిన్నారులచే లలితా సహస్రనామ సంపుటి తో అమ్మవారికి కుంకుమ పూజలు జరిపారు.

బియ్యమో రామచంద్రా!?

– అందరికీ అందని ముద్దగా పెట్రేగుతున్న బియ్యం ధర

– గొడౌన్లలో నిల్వలను బహిరంగ మార్కెట్కు తరలించాలి – పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల అనంతరం 26 కిలోల బియ్యం బస్తా రూ.1,450నుండి రూ.1,600 కు పెరగడం, సోనా మసూరి హెచ్ఎంటి బిపిటి వంటి సన్నరకాల ధరలు రూ.60 నుండి రూ.70 వరకు పెరగడం వలన అందరికీ అందని ముద్దగా భారతీయ ఆహారానికి రెక్కలు వస్తున్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. నిత్యావసరాలు వంటనూనె పప్పుల ధరలు అధికమై ఇంటి బడ్జెట్ రెట్టింపు కావడంతో గృహిణుల్లో ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. జిఎస్టి సాకుగా పెరుగుతున్న ధరల దుస్థితి దారుణంగా వుందన్నారు. 10 నుంచి 15 శాతం పిడిఎస్ ఆయిల్ రీసైక్లింగ్ బియ్యం కల్తీ యధావిధిగా వుందన్నారు. రెండు నెలల వ్యవధిలో అన్ని రకాల బియ్యం ధరలు రూ.100 నుండి రూ. 200 లకు పెరగడం చోద్యంగా వుందన్నారు. మధ్యతరగతి వర్గాలు వినియోగించే లలిత, బెల్, డైమండ్ బ్రాండ్లకు చెందిన బియ్యం 26 కిలోల బస్తాను బహిరంగ మార్కెట్లో రూ.1450 నుండి రూ.1600 మధ్య విక్రయిస్తుండగా కామన్ వెరైటీ బ్రాండ్స్ రూ.1,250 నుండి రూ.1,400 లకు, ప్రీమియం రకాలు రూ.1,550 నుండి రూ.1,700కు అమ్ముతున్నారన్నారు. మిల్లర్ల సిండికేట్ వలన ధరలు కొండెక్కుతున్న ధోరణి వుందన్నారు. గత ఏడాది ధాన్యం దిగుబడి నిరాశాజనకం కావడం వలన బియ్యం ధరలు పెరుగుతున్నాయన్న ప్రచారాన్ని మార్కెట్ వర్గాలు హల్చల్ చేయిస్తున్నాయన్నారు. గత ఏడాది జూలైలో 25 కిలోల ప్యాకేజ్ బియ్యంపై కేంద్ర ప్రభుత్వం జిఎస్టి విధించడంతో అప్పట్లో రూ.100 రూపాయలు పెంచిన మిల్లర్లు 26 కిలోలకు పెంచి వినియోగదారులపై భారం పెంచుతూనే జిఎస్టి ఎగ్గొట్టే ఆదాయం పొందారన్నారు. పైగా ఎగుమతి రకాలపై 15 శాతం ఎక్సైజ్ డ్యూటీ పెంచారని అందుకే బియ్యం ధరలు పెరిగాయని బురిడీ కొట్టిస్తున్న మార్కెట్ గుత్తాధిపత్యం తో నిత్యావసర బియ్యం ధర పెరిగిపోతోందన్నారు. బియ్యంతో బాటుగా బియ్యం రవ్వ ధర రూ.10 వరకు పెరిగిందన్నారు. పారా బాయిల్డ్ బ్రౌన్ రైస్పై ఎగుమతి సుంకాన్ని రూ.20 నుండి రూ.10 కి తగ్గించడం వలన కూడా మరింత ప్రభావం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం అంతంతమాత్రంగా వుండే రబీ పంట చేతికి వచ్చే సమయం రెండు నెలలు వున్నప్పటికీ మందుల కొరత వలన దిగుబడి తగ్గే అవకాశం ఉండడంతో వ్యూహం ప్రకారం బ్లాక్ మార్కెట్ ఏర్పడుతున్నదన్నారు. వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నప్పటికీ పౌరసరఫరాలశాఖ అధికారుల తీరు యధారాజ తథా ప్రజ చందంగా వుందన్నారు. గోడౌన్లలో నిల్వ వున్న బియ్యాన్ని బహిరంగ మార్కెట్కు తరలిస్తే ఇటువంటి దుస్థితి ఉండదన్నారు. లేకుంటే కార్తీక ధనుర్మాస సంక్రాంతి ముగిసే నాటికి మరో రూ.100 రూ.200 పెరిగే అవకాశం లేకపోలేదన్నారు. బియ్యం ధరలు అదుపు చేయకుంటే కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని పౌర సంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు.

గత ప్రభుత్వ వైఫల్యం వల్లే అభివృద్ధికి తమపై ఒత్తిడి - మంత్రి సుభాష్

– అందరితో చర్చించి ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక – మాజీ మంత్రి యనమల

కాకినాడ, మేజర్ న్యూస్ : గత వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచక అవినీతి వల్ల అభివృద్ధిలో వెనకపడడంతో కొత్తగా వచ్చిన తమ కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని అందువల్లే వేగంగా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఉమ్మడి గోదావరి జిల్లాతో పాటు కాకినాడ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముందుగా మాజీ మంత్రి యనమల రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించామని దీనికి ప్రతి నియోజకవర్గంలో ఆ ఎమ్మెల్యే బాధ్యత వహించి పట్టబద్రుల జాబితాను సిద్ధం చేయాలని సూచించామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని గాడిలో పెట్టేందుకు అనేక రకాల అవస్థలు పడుతున్నామన్నారు. సమస్యలు అధికంగా ఉన్నా హామీలు అమలులో ముందుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రావాలని వాటిని వచ్చిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు అర్థం చేసుకొని అంత వరకు ఓపిక పట్టాలని సూచించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఆంధ్ర ముందు ఉండాలనే కూటమి లక్ష్యంగా ఆయా నేతలు పనిచేస్తున్నారని యనమల చెప్పారు. గడచిన ఐదేళ్ల టీడీపీ హయాంలో 10.2% ఆర్థిక అభివృద్ధి ఉండగా అది కాస్త గడిచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం కాలంలో మైనస్ నాలుగు శాతానికి పడిపోయిందని యనమల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఆ వైసీపీ పార్టీ వారే బాగుపడ్డారని, ప్రజలు మాత్రం అప్పులు ఊబిలో కూరుకుపోయారని యనమల చెప్పారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సాధించలేదని, తమ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఆ అభివృద్ధి వేగంగా జరగాలని వారు కోరుకుంటున్నారని చెప్పారు. పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయాలని సుభాష్ సూచించారు. అందరు కలిసి పట్టభద్రుల ఎన్నికకు అభ్యర్థిని ఎంపిక చేస్తామని మంత్రి సుభాష్ తెలిపారు.

ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, నాయకులు చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, ఎండి జహీరుద్దీన్ జిలాని, పెంకె శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్లు పరిశీలించిన ఆర్డీవో

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఆత్రేయపురం వద్దిపర్రు గ్రామాల్లో ఇసుకరీచ్ లను బుధవారం అమలాపురం ఆర్టీవో పి.శ్రీకర్ పరిశీలించారు. ఇసుక రీచ్లకు అనుమతులు, ఇసుక లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఉచిత ఇసుక పథకంలో భాగంగా ఇప్పటికే మండలంలో ఇప్పటికే అంకంపాలెం ఇసుక రిచ్ ప్రారంభించేందుకు పర్యావరణ అనుమతులు రావాల్సి వుంది. ఈ నేపద్యంలో మండల కేంద్రం ఆత్రేయపురం, వద్దిపర్రు గ్రామాల్లో ఇసుక రిచ్లు ఆర్డీవో పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో రెండేళ్లుగా ఇసుక రిచ్లకు ఆత్రేయపురం మండలంలో అనుమతులు ఇవ్వక మండల ప్రజలు ఇసుక లభ్యత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మండలంలో పలు ఇసుక రిచ్లు అందుబాటులోకి తీసుకువస్తుండంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్డీవో వెంట సీసీ వెంకట్, తహశీల్దార్ టి.రాజేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, రామ్ బద్రిరాజు, వీఆర్వో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలింఖానా

169వ వార్షికోత్సవ సన్నాహక ప్రదర్శన

అమలాపురం, మేజర్ న్యూస్ : అమలాపురం స్థానిక మహిపాల వీధి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు బుధవారం అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలింఖానా గురువు అబ్బిరెడ్డి మల్లేష్ ఆధ్వర్యంలో చెడి తాలింఖానా సన్నాహక ప్రదర్శన జరిగింది. యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని చెడి తాలింఖానాలో భాగమైన కర్రసాము, కత్తిసాము, మెనుబాణం, బంతుల కర్రలు, బంతుల తాళ్లు, లేడి కొమ్ములు, మార్వాడి కొమ్ములతో విన్యాసాలు ప్రదర్శించారు, మల్లేష్ కళ్ళకు గంతలు కట్టుకుని ఒక మనిషి పొత్తికడుపు మీద అరటికాయలు, బీరకాయలు, సొరకాయలు, దోసకాయలు, కొబ్బరికాయలు ఒక్క వేటుతో నరికి ఈ విద్యను చేసి చూపించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మా ముత్తాత ఈ చెడీ–తాలింఖానా వీర విద్య ఆదిగురువు అన్నారు. అమలాపురం పట్టణం మహిపాల వీధికి చెందిన రైతుబిడ్డ అబ్బిరెడ్డి రామదాసు 1వ తరం 1856లో ఈ వీరవిద్యకు అంకురార్పణ చేసి, తాను నేర్చుకున్న విద్యను ఎందరికో తర్ఫీదు ఇచ్చారు, తరువాత మా తాతగారు అబ్బిరెడ్డి నరసింహారావు, 2వ తరం తన తండ్రి ఆశయాలుకు అనుగుణంగా ఈ విద్యను ప్రోత్సహిస్తూ ఈ ఉత్సవాలను దిగ్విజయంగా ముందుకు కొనసాగించారు. అలాగే ఈ చెడీ–తాలింఖానా విద్యని మా నాన్న ఆంధ్రరత్న అబ్బిరెడ్డి రామదాసు 3వ తరంకి వారసత్వంగా నేర్పించారు. ఆయన ఈ అరుదైన వీర విద్యను ప్రదర్శిస్తూ దాదాపు ఐదున్నర దశబ్దాలపాటు చెడీ–తాలింఖానా ఉత్సవాల ఖ్యాతిని పెంపొందించుతూ ఈ వీర విద్యకు తగిన గుర్తింపు తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాముఖ్యం పొంది ఆంధ్రరత్న బిరుదుని కూడా సొంతం చేసుకున్నారు. ఎన్నో ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ విద్యని ప్రస్తుతం నేను 4వ తరం వారసత్వంగా నేర్చుకుని అమెరికాలో ఉంటున్నా ప్రతి సంవత్సరం దసరాకి వచ్చి వీరవిద్య ప్రదర్శించి ఈ ఉత్సవాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నానన్నారు. ప్రస్తుతం 169వ వార్షికోత్సవ విజయదశమి ఉత్సవాలు అక్టోబర్ 12వ తారీఖున ప్రదర్శింపబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిపాల వీధి పెద్దలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెస్ అకాడమీ, ట్యూషన్ సెంటర్ను ప్రారంభించిన

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

– దేవీ నవరాత్రుల సందర్భంగా విశిష్ట చండీహోమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

– నిడదవోలులోని గోపవరం శ్రీ గుబ్బాలమ్మ వారి దేవాలయంలో పూజలు నిర్వహించిన మంత్రి

– రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలని కాంక్షించిన మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : చెస్ క్రీడకు ఎంతో ప్రాచుర్యముందని, ఇష్టంతో, దీక్షతో ఆడే ఆటగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెస్ ను అభివర్ణించారు. బుధవారం ఉదయం రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులో చెస్ అకాడమీ మరియు ట్యూషన్ సెంటర్ ను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. చిన్నారులతో కలిసి చెస్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ స్థాయిని, నైపుణ్యాన్ని మేధస్సును పెంచుకునేందుకు ఇది చక్కటి వేదిక అని తెలిపారు. చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. అనంతరం శ్రీరాంనగర్ లోని అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన విశిష్ట చండీహోమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తర్వాత నిడదవోలులో సమీపంలోని గోపవరం శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో మంత్రి మొక్కను నాటారు. చిన్నారులకు నోట్ బుక్స్, పుస్తకాలు అందజేశారు. రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి కాంక్షించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంత్రి ఆశీర్వచనం అందుకున్నారు.

స్వచ్ఛమైన ఆహారం లక్ష్యంగా తనిఖీలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛమైన ఆహారం ప్రయానీకులకు అందించాలనే నినాదంతో స్టాల్స్ తనిఖీ కార్యక్రమం చేపట్టారు. స్టేషన్ మాస్టర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో బుధవారం స్టేషన్‌లో ఫుడ్ ప్లాజాలు, ఫ్రూట్ స్టాల్స్, జ్యూస్ స్టాల్స్ తనిఖీ చేసి ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని వ్యాపారులను అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ రమేష్, చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ కల్యాణి, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ తేజేశ్వరరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.వి.గిరి, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రామక్రిష్ణ, టికెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్ చైతన్య, జూనియర్ ఇంజినీర్ నాగార్జున, కేటరింగ్ సిబ్బంది, వెండర్స్, సఫాయివాల సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కామల, కానూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం కానూరు మరియు ముక్కముల గ్రామాలలో అక్టోబర్ 9వ తేదీ బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా రైతులకు ఎరువులు మరియు సస్యరక్షణపై అవగాహనా కల్పించడమైనది. ఎం టియు 7029 మరియు పిఎల్ 1100వరిరకాలలో బాక్టీరియాల్ ఆకు ఎండు తెగులుఉండడం గమనించడమైనది. దీనికి గాను అధిక నత్రజని వీనియోగం తగ్గినిచి పోటాసియం ఎరువు సకాలంలో వేసి తెగులుయాజమాన్య పద్ధతులు పాటించ వలసినదిగాకోరడమైనది. మరియు ధాన్యం కొనుగోలు పై రైతు సందేహాలు నివృత్తి చేయడమైనది. ఈకార్యక్రమంలో పెరవలి మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ మేరీ కిరణ్, ఏఈఓ మసరమ్మా, విహెచ్ఎ స్వప్న, ముక్కామల విహెచ్ఎ రోషిని మరియు పశు సంవర్ధక శాఖ జూనియర్ అసిస్టెంట్ సోమేశ్వరి ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.



– శ్రీ పరిపూర్ణానంద స్వామి

– ఘనంగా 30 వేల మంది విద్యార్థులతో త్రికోటి సరస్వతి పూజ

భగవంతుడు అంతటా ఉన్నాడు

కాకినాడ, మేజర్ న్యూస్ : గాలి అంతట ఎలా ఉంటుందో ఆ గాలిని ఇచ్చే భగవంతుడు కూడా అంతటా ఉంటాడని శ్రీ పరిపూర్ణానంద స్వామి అన్నారు. భగవంతుడు అంతటా ఉన్నాడు కాబట్టే గాలిలాగా ఆయనకూ ఒక పేరు పెట్టారు ఆ పేరే విష్ణు. దైవము ఒకచోటే పరిమితం కాదు అంతటా ఉంది అన్నారు. కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న 'మహాశక్తి యాగం' కార్యక్రమంలో భాగంగా బుధవారం సుమారు 30 వేల మంది విద్యార్థినీ విద్యార్థులతో త్రికోటి సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. సరస్వతీ మాత ఫోటో, పూజా సామాగ్రి నిర్వాహకులు అందజేయగా విద్యార్థులు ఈ పూజలో పాల్గొన్నారు. కాకినాడ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరు కావడంతో శ్రీపీఠం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా చిన్నారులు సరస్వతీ పూజలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారు ఓంకార్యం చెప్పగా శ్రద్ధగా విని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. "శు క్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం" అంటూ స్వామి వారు శ్లోకం మొదలు పెట్టగా ఆయన్ను అనుసరించి విద్యార్థులు శ్లోకాలను మననం చేసుకున్నారు.

ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ మనందరం సంస్కృతంలో భగవంతున్ని ప్రార్థిస్తాం, కానీ దానికి అర్థం మనకు తెలియకపోతే అది కూడా ఒక జపాన్ లాంగ్వేజ్ లాగా, ఒక చైనా లాంగ్వేజ్ లాగా, లేదా ఒక ఇటలీ లాంగ్వేజ్ లాగా ఉంటుంది.దాని అర్థం మనం తెలుసుకుంటే అది మన సొంతం అవుతుంది. లేదా అది మనకు సంబంధం లేనట్లుగా అయిపోతుంది అన్నారు. "శుక్లాంబరధరం అంటే.... తెల్లని వస్త్రం ధరించినవాడు అని... విష్ణుం చతుర్భుజం అంటే నాలుగు చేతులు కలిగినవాడు అని అర్థం అన్నారు. మహావిష్ణువు ఎలాగైతే ఆయన్ని మనం జగద్రక్షకుడు అంటామో అలాగే మహాగణపతి కూడా మహా విష్ణువు లాగా ఎటువంటి విఘ్నాలు రాకుండా రక్షించేవాడు అని అర్థం అని వివరించారు. అమ్మవారిని మనం ప్రార్థిస్తూ అమ్మా..... తెలివినీ దగ్గర నుంచి పుట్టింది, జ్ఞానం నువ్వే, విద్య నువ్వే, మేధాసంపత్తి నువ్వే, ప్రజ్ఞా నువ్వే, అన్ని ఇవ్వగలిగే ఏకైక రూపిణి సరస్వతి దేవి. అందుకే మనకు ఏమేమి కావాలి...మేధా కావాలి. ప్రజ్ఞా కావాలి, జ్ఞానం కావాలి. ఇవన్నీటిని ఎక్కడ ఎప్పుడు ఉపయోగించాలో అది తెలియాల్సిన తెలివి కావాలి.. కాబట్టి మనం అమ్మవారిని ఇవన్నీ కావాలని కోరుకోవాలని విద్యార్థులకు సూచించారు. మంచిగా చదవడమే కాకుండా తెలివి వృద్ధి కావాలని, తెలివితేటలుగా బ్రతకాలని, నా తెలివితేటలతో ఈ సమాజానికి మేలు చేయాలని మనం కోరుకుంటూ అమ్మవారిని ప్రార్థించి చేసే పిల్లల పండగ ఈరోజు చాలా పెద్ద పండుగ అన్నారు. ఎన్నెన్నో ఆధ్యాత్మిక పాటలు రచించిన జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారన్నారు. ప్రముఖ తెలుగు కవి, సినీ గేయ రచయిత, తెలుగు అధికార భాషా సంఘం మాజీ సభ్యుడు, పేరడీల పాటలు రాయడంలో ప్రసిద్ధుడు అయిన జొన్నవిత్తుల ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సభలో సరస్వతి స్వరూపాలుగా కూర్చుని ఇప్పటికిప్పుడు సద్గురువు శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు మంత్రాన్ని ఉపదేశిస్తే వెంటనే దానిని గ్రహించి 108 సార్లకు పైగా ఆ మంత్రాన్ని మీరు మళ్ళీ తిరిగి పునఃశ్చరణ చేసి ఆ సరస్వతీ స్వరూపంగా ఈ సభను ఒక్కసారిగా మార్చివేసిన మీ భక్తికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. సరస్వతీ నామాలలో వేద విద్య కూడా సరస్వతి స్వరూపమే అని అన్నారు. సరస్వతి పూజ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ప్రసాదాన్ని అందించారు.

ఘనంగా అక్షరాభ్యాసం

శ్రీ పీఠంలోని ఐశ్వర్యాంబిక ఆలయ ప్రాంగణంలో బుధవారం అక్షరాభ్యాసం కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు అక్షరాభ్యాసం నిర్వహించారు. స్వయంగా ఐశ్వర్యాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ప్రజాసేవే ధ్యేయంగా టిడిపి పాలన

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ స్మార్ట్ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆదేశాల మేరకు 34 వార్డ్ బ్యాంకు పేట చర్చి వీధిలో పబ్లిక్ ఎలక్ట్రికల్ కొత్త సిమెంట్ పోల్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 34వ వార్డు ఇన్చార్జి పొంగ బుజ్జి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు కటౌట్ శీను, పొంగ సాయికుమార్, గేదెల అప్పల రెడ్డి. బొల్లింకల దాలిరెడ్డి, బొల్లింకల ప్రభు, కొయ్య శీను, పులుపుకూర శ్రీనివాస్, విడిదిండి ప్రేమ్ కుమార్ చల్ల వీరబాబు, పట్టా రాజు, కె.వీరు, సుర్ల రమణ, షేక్ గబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల కాలనీ సరస్వతి దేవాలయంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక జ్యోతుల నెహ్రూ కాలనీ గేటు వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం సరస్వతి దేవి అమ్మవారి ఆలయంలో మూలా నక్షత్రం పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్సు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు పురాణ పండ సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శేష సాయి శర్మ మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో భాగంగా మూలా నక్షత్రం కావడం సరస్వతి దేవి అమ్మవారికి అతి ప్రీతి పాత్రమైన రోజు కావడంతో అమ్మవారి చెంతన పెట్టిన ఈ వస్తువులన్నీ 500 మంది విద్యార్థులకు అందజేయడం

జరిగిందని పురాణ పండ సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారు, అధికారి పెద్దకాపు, డిఇ సుబ్రహ్మణ్యం, సాయిరాం మాస్టర్, వీరసత్య, చందు, తులసి, సూర్యనారాయణ తదితరుల ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆ సరస్వతి దేవి ఆశీస్సులతో ఈ విద్యార్థిని విద్యార్థులంతా మంచి విద్యను అభ్యసించి వారి భవిష్యత్తు తో పాటు దేశానికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి వీరభద్ర రావు మాస్టర్, ముక్కా పాలు బాబు, దనిశెట్టి వీరభద్రరావు, లోడగల త్రిమూర్తులు, చిక్కాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సాగులో అవగాహన కలిగి ఉండాలి

రౌతులపూడి, మేజర్ న్యూస్ : మండలంలోని బీబీ పట్నం గ్రామంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వడల సత్యనారా యణ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి ఈశ్వరరావు నిర్వహించారు. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొబ్బరి మరియు మామిడి జీడిమామిడి తోటలో సస్య సమగ్రహణ చర్యలు కొరకు రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వరి పొలాల్లో పోరూస్ లోపం ఉందని అన్నారు. వీటి నివారణకు ఎకరానికి 15 కేజీల పొరుష్ చల్లడం మంచిదన్నారు. అపరాల పంటలు, సీజనల్ పంటలు లాభసాటిగా రావాలంటే ముందుగా ఆయా పంటలకు వచ్చే తెగుళ్లను గూర్చి అవగాహన కలిగి రైతులు ఉండాలన్నారు. రైతులకు ప్రభుత్వం నుండి ఇచ్చే, సబ్సిడీలను, యంత్రాల పనిముట్లను,సద్వినియోగం చేసుకోవాల న్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్గానగరం, చికిలింతలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యశిభిరాలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని జడ్డంగి పిహెచ్‌సి పరిధిలోని దుర్గా నగర్,చికిలింత గ్రామాలలో బుధవారంవైద్య అధికారి యామిని ప్రియ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిభి రాలు నిర్వహించారు. ఈ శిబిరాలలో వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 48 మందికి డాక్టర్ యామిని ప్రియా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కాలంలో ప్రజలుతీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఏ ఎన్ ఎంలు సింహాద్రి, కన్నయ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాజు బాబు, ఎం ఎల్ హెచ్ పి మురళి, 104 డిఈఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు, ఆశ వర్కర్లు సేవలు అందించారు.

చిన నరసింహమూర్తికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం ముక్కామల గ్రామస్తులు నిడదవోలు చిన నరసింహమూర్తి అనారోగ్య కారణాలతో అక్టోబర్ 9వ తేదీ బుధవారం మరణించినారు. ఈ సంగతి తెలుసుకున్న నిడదవోలు తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ముక్కామల గ్రామానికి వచ్చి చిన నరసింహమూర్తి భౌతికయానికి నివాళులర్పించారు. అనంతరం చిన నరసింహమూర్తి కుమారుడు నిడదవోలు అరుణ్ కుమార్ ను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేంద్ర వెంకట రామ్మూర్తి ముక్కామల ఉప సర్పంచ్ కాల్దాసి వీరేష్ బాబు తెదేపా నాయకులు నల్ల సురేంద్ర, నందిగం శ్రీనివాస్, అక్కిన రాజు తదితరులు పాల్గొన్నారు.

మూసిఉన్న గోడౌన్‌లో భారీ ఎత్తున రేషన్ బియ్యం నిలువ ఉన్నట్లు కనుగొన్న మంత్రి

నల్లజర్ల, మేజర్ న్యూస్ : కొవ్వూరు మండలం, కాపవరం గ్రామంలో రైతు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం విజయవాడ వెళుతూ మార్గమధ్యంలో నల్లజర్లలోని శ్రీ వెంకట సత్య రైస్ మిల్లును రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీ చేశారు. మూసి ఉన్న గోడౌన్‌లో భారీ ఎత్తున రేషన్ బియ్యం నిలువ ఉన్నట్లు మంత్రి కనుగొన్నారు. బియ్యం సంచులపై విదేశీ కంపెనీల పేర్లు ఉన్నట్లు గుర్తించారు. టార్చిలైట్ వెలుగులో స్టాక్‌ను మంత్రి పరిశీలించారు. అక్రమ రవాణా కోసం విదేశాలకు సరఫరా చేసేందుకు వీటిని ఇక్కడ నిలవ చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

లయన్ వరప్రసాదుకు హిందీ జాతీయ అవార్డు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక కేంద్ర జల విజ్ఞాన సంస్థలో అధికారిగా పనిచేస్తున్న కవికొండల వెంకట రత్న వరప్రసాదుకు హిందీ జాతీయ అవార్డు ను ప్రధానము చేశారు. రూర్కీలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయము జాతీయ జల విజ్ఞాన సంస్థ ఆధ్వర్యములో హిందీ భాష వినియోగము పట్ల తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు అన్నిటినీ పరిశీలించి ప్రతి సంవత్సరము వార్షిక సదస్సులో హిందీ అవార్డులు ప్రధానము చేసే కార్యక్రమము విజయవంతముగా నిర్వహించబడినది.కాకినాడకు చెందిన డెల్టా క్షేత్రీయ కేంద్రము, జాతీయ జల విజ్ఞాన సంస్థలో అధికారిగా పనిచేస్తున్న వెంకట రత్న వరప్రసాదు ఉత్తమ హిందీ పురస్కార్ అవార్డును ముఖ్య అతిథి, ఉత్తరాఖండ్ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దినేష్ చంద్ర శాస్త్రి ప్రధానము చేసినారు. వరుసగా గత పది సంవత్సరాలు నుంచి ఈ అవార్డుకు ఎంపిక అవుతున్న అతి కొద్దిమందిలో వర ప్రసాదు ఉన్నారని కేంద్ర ప్రభుత్వ ప్రముఖులు కొనియాడుతూ అభినందనలు తెలిపినారు. విధి నిర్వహణతోపాటు హిందీ భాష వినియోగంలోను వరప్రసాదు తీసుకొంటున్న ప్రత్యేక చర్యలను అబినందించినారు. ఈ సంవత్సరము కూడా కాకినాడ కార్యాలయమునకు హిందీ చల్ షీల్డ్ అవార్డు లభించడము గొప్ప విషయము అని అందరూ ప్రస్తావించారు. అంతర్జాతీయ లయన్స్ కాకినాడ ఎలైట్ క్లబ్ కు కార్యదర్శిగా కూడా వర ప్రసాదు వ్యవహరిస్తూ సేవా రంగంలో తనదైన అభిరుచిని కనపరుస్తూ ఎన్నో వినూత్న సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని పలువురు గుర్తు చేశారు. స్వతహాగా వరప్రసాదు కుటుంబ సభ్యులు హిందీ మరియు సంస్కృత భాషల్లో ఎంతో ప్రావీణ్యత పొందినవారు కావడమే కాక సంస్కృతీ సాంప్రదాయ పరిరక్షణలోనూ, సేవ రంగంలోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఉంటారని కార్యాలయ సహోద్యోగులు కొనియాడారు.అవార్డు తీసుకొని వచ్చిన వరప్రసాదును బుధవారం నాడు కాకినాడ కార్యాలయములో డెల్టా క్షేత్రీయ కేంద్ర అధిపతి మరియు సీనియర్ శాస్త్రవేత్త సర్రాజు వెంకట విజయ కుమార్ బృందం మరియు లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా॥ బాదం బాలకృష్ణ, ముంజులూరి విశ్వేశ్వరరావు, మండలీక వెంకట శాస్త్రి, గోదావరి ఎరువుల కర్మాగార విశ్రాంత అధికారి జాగీర్దార్ ప్రేమ్‌కుమార్, శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం వ్యవస్థాపకులు పసుమర్తి సత్యనారాయణమూర్తి, సీనియర్ జర్నలిస్టు డా॥ పరశురామ్‌తో పాటు పలువురు ప్రత్యేకముగా అభినందించి శుభాకాంక్షలు తెలిపినారు.

వచన కవిత పోటీలు

– ఈ నెల 30వ తేదీలోగా కవితలు స్వీకరణ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : స్థానిక అరిగెల బలరామమూర్తి సాహిత్య కళావేదిక ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది నవంబర్ నెలలో వచన కవిత పోటీలు నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ తెలిపింది. కవితల పోటీ అంశాలకు సంబంధించి పర్యావరణ పరిరక్షణ పర్యావరణ సమతుల్యత పై 20 నుంచి 25 పంక్తులకు మించన వచన కవిత రాసి పంపాలన్నారు. ఈ నెల 30వ తేదీలోగా కవితలను స్వీకరిస్తామన్నారు. ఎంపిక చేయబడిన కవితకు రూ.5వేలు నగదు బహుమతితో పాటు మెమోంటో, కవి సత్కారము జరుగుతుందన్నారు. కవితలను శ్రీ అరిగెల బలరామమూర్తి సాహిత్య కళావేదిక, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎదురుగా, అంబాజీపేట అనే చిరునామాకు పంపాలన్నారు. కవితలు వారి వారి స్వంత రచన అనియు, దీనికి అనువాదం గానీ, కాపీ కాదని హామీ పత్రము కవితతో పాటు విడిగా జతపరచవలసి ఉంటుందని ఆహ్వాన కమిటీ సభ్యులు అరిగెల బలరామమూర్తి, దీపక్ రాజ్, పరసా సుబ్బారావు తదితరులు తెలిపారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

– పనిదినాలు జనరేట్ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు వేగవంతం చేయడంతో పాటు పనిదినాలు జనరేట్ అయ్యేలా అధికారులు చర్యలు తిసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.

బుధవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవో, పంచాయతీరాజ్ ఎన్ఆర్జీఈఎస్ ఏపీవోలు, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మాట్లాడారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనుల పురోగతి, పనిదినాలు జనరేట్ చేయడం, గృహ నిర్మాణాలు ఎన్డబ్ల్యూపీసీ షేడ్స్ మరమ్మతులు, మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖి, మంచి నీటి ట్యాంకులకు క్లోరినేషన్, పల్లే పండుగ పంచాయతీ వారోత్సవాల్లో కార్యక్రమాలు అమలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్..క్షేత్రసాయి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో చేపట్టిన పనులను వంద శాతం పనులు పూర్తి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ అనుగుణంగా పనులు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు జిల్లాలో గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఈ సంవత్సరములో చేసే అభివృద్ధి పనుల వివరాలు ఆయా గ్రామాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు రెండు రోజులు ముందుగానే గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. భూమి పూజ చేసే వాటికి సంబంధించి పంచాయతీల్లో ప్రచారం కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రాంతాల్లో సబ్ ప్లాన్ కింద సీసీ రోడ్లు, శ్మశాన వాటికలు, సామాజిక భవనాల ప్రాధాన్యతలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా హౌసింగ్ పనులకు సంబంధించి నిర్మాణ పనులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక, సిమెంట్ ఇతర మెటీరియల్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయం సిబ్బంది సక్రమంగా తమ పరిధిలోని పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించి ఎప్పటికప్పుడు వివరాలు యాప్ లో నమోదు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గ్రామాల్లో ఉన్న మంచినీటి ట్యాంకులకు క్లోరినేషన్ పనులు ఈనెల 20 నాటికి పూర్తి చేయలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల మరమత్తు పనులు పూర్తిచేసి వినియోగంలో తీసుకురావాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈవో వీ.వీ.వీ.ఎస్.లక్ష్మణ రావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పి.త్రినాథ్, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాబ్ మేళా ద్వారా నూతనంగా 27 మందికి ఉపాధి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ, నెక్ సెంటర్ అధ్వర్యంలో బొమ్మూరులో జాబ్ మేళా"లో 27 మంది ఎంపిక అయ్యారని జిల్లా నైపణ్యాధికారి గంటా సుధాకర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో గల బొమ్మూరు లోని నెక్ సెంటర్ ప్రాంగణంలో "జాబ్ మేళ" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు గాను జరిగిన జాబ్ మేళా" తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరు లోని నెక్ సెంటర్ ప్రాంగణం లో "జాబ్ మేళ" నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా నైపణ్యాధికారి గంటా సుధాకర్ మరియు జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, నెక్ ఎ.డి- జి రాజు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా యని,అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 4 కంపెనీలు పాల్గొన్నాయని 81 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 27 మంది ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ హరీష్ చంద్ర ప్రసాద్ ,జిల్లా నైపుణ్యాధికారి గంటా సుధాకర్ , నెక్ ఏ డి - జి.రాజు , ఏ డి ఎస్ డి ఒ పెరుమాళ్, స్కిల్ కాలేజీ కో ఆర్డినేటర్ డా.ఏ. శ్రీ రామచంద్రమూర్తి స్కిల్ మరియు హబ్ కో ఆర్డినేటర్ రాజా కాళేబ్, జిల్లా నియామక అధికారిణి డి.పావని ప్రియ పాల్గొన్నారు.

ప్రతిభా స్కాలర్షిప్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రతిభ ఉండి ఆర్థికముగా వెనుకబడిన ప్రభుత్వ, ప్రభుత్వేతర ఆర్థిక సహాయం లభించని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలలోని విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రతిభా స్కాలర్షిప్ ట్రస్ట్ కార్యదర్శి ఎండి ఇబ్రహీం ఖాన్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ప్రతిభ ఉండి ఆర్థిక స్తోమత లేని ఉన్నత చదువులు కోసం విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించాలనే సదుద్దేశంతో అమెరికాలో స్థిరపడిన ఎన్.ఆర్.ఐ.చక్కపల్లి రమేష్ ట్రస్టీగా 2012-13 సం నుండి ప్రతిభా స్కాలర్షిప్ ట్రస్ట్"ను ప్రారంభించారు.

ఈ విద్యా సంవత్సరం 2024-25లో ఐ.ఐ.టి., నిట్, జె.ఇ.ఇ., మెడిసిన్, ఇంజనీరింగ్లలో జాయిన్ అగుటకు ఎమ్. సెట్లో 10 వేల లోపు ర్యాంకు సాధించి, ఆర్థికంగా బాగా వెనుకబడిన విద్యార్థులలో ఒక్కొక్కరి చొప్పున ఎంపిక చేసి ట్రస్ట్ ద్వారా ఉపకార వేతనం అందజేస్తారు. వారు తదుపరి సంవత్సరములలో ప్రతిభ కనబరిస్తే ఆ కోర్సు చివరివరకూ ప్రతి సంవత్సరం ఉపకారవేతనం వారికి అందజేయబడుతుంది అన్నారు.దరఖాస్తులను వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. పూర్తి చేసిన ధరఖాస్తులను వరుపుల చిట్టిబాబు, శ్రీగణపతి వెంకటసాయి బ్యాంకర్స్, ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా, ఏలేశ్వరం - 533 429 అనే చిరునామాకు పంపించాలని ట్రస్ట్ కార్యదర్శి ఇబ్రహీంఖాన్ తెలిపారు. ఇతర వివరములకు 9951367872, 9948417174, 739652 6411 గల నెంబరులకు సంప్రదించగలరు. అయితే పూర్తి చేసిన దరఖాస్తులు 2024 నవంబర్ 11వ తేదీలోగా ఆఫీసుకు పంపించాలని ట్రస్ట్ కార్యదర్శి తెలిపారు.

చిన్న వయసులో అవార్డు అందుకున్న యువకుడుకి జనసేన సత్కారం